పనులను పరిశీలిస్తున్న అనిల్‌కుమార్

నర్సరీలను పరిశీలించిన జడ్పీ సీఈవో

బచ్చన్నపేట, మే 28: నర్సరీల్లో చేపట్టిన మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో, డీపీవో అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కేసిరెడ్డిపల్లిలో శ్మశానవాటిక, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీలను ఆయన పరిశీలించారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో మొక్కలు నాటాల్సి ఉందన్నారు. నర్సరీల్లోని మొక్కలకు రోజుకు సార్లు నీరు పట్టాలని, వర్మీ కంపోస్టు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. నీటి వసతి అందుబాటులో లేకుంటే పంచాయతీలకు చెందిన వాటర్ ట్యాంకుల ద్వారా మొక్కలను నీరు పెట్టాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే గ్రామాల్లో వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సాల్వాపూర్ పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న వినోద్‌కుమార్

పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్

బచ్చన్నపేట మే 28: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేక అధికారి వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని వీఎస్ఆర్‌నగర్, గంగాపూర్, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్, కొన్నె గ్రామా ల్లో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులను త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల నోడల్ అధికారి డీవీఎల్ఎన్ మూర్తి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జనగామ చౌరస్తా, మే 28 : జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ భవన్‌లో స్థానిక ఏబీవీ హైస్కూల్‌కు చెందిన ఎస్సెస్సీ 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకున్నప్పుడు నాటి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఎన్ సోమయ్య, పూర్వ విద్యార్థులు తూడి ఆనందరావు, చంద్రమౌళి, శ్రీనివాస్, నాగరాజు, నవీన్, గణేశ్, సుకుమారి, ఉమాదేవి, నిర్మల, మీరా దేవి, సురేఖ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

చిల్పూరు,మే 28 : మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వేంకటేశ్వరపల్లి శివారులో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన తాళ్లపల్లి రాజయ్య(45) కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. మంగళవారం వేంకటేశ్వరపల్లి శివారులోని హోటల్‌లో టీ తాగేందుకు వచ్చాడు. దాహం వేస్తుందని చెప్పి నీళ్లు తాగిన అనంతరం కొద్దిసేపటికే మృతి చెందాడని పలువురు తెలిపారు. ఘటనా స్థలాన్ని స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్, కానిస్టేబుల్ వీరన్న పరిశీలించారు. రాజయ్య మృతికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది
మాదారపు రవి కుమార్, తండ్రి. రామచంద్రయ్య, R/o. వికాస్ నగర్, హన్మకొండ (HNK), PP No. T1538993 పాస్‌పోర్ట్ సుబేదారి నుండి వికాస్ నగర్ వెళ్లు మార్గంలో పోయినది. దొరికిన వారు సంప్ర.: 8008976649

CHANGE OF NAME
I, KARRA LAVANYA (New Name), previously called SANKATI RAJITHA (Old Name), and residing at H.No. 3-230, Katrapally (Haveli) Village, Sangem Mandal, Warangal Dist.-506330, T.S., India. and solemnly declare.

WANTED
★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ CBO లో పని చేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. NGO's లో CBO లలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qualification Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 7901220314. NTW-00
★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-339514

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నల్లగొండకు బ్యాలెట్ బాక్సులు

- జూన్ 5న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ
- జిల్లా సగటు పోలింగ్‌శాతం 76.34
- జనగామ డివిజన్‌లో 76.48 శాతం
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో 76.10 శాతం

బ్యాలెట్ బాక్సుకు సీల్ వేసి నల్లగొండకు తరలిస్తున్న ఎన్నికల సిబ్బంది

జనగామ, మే 28 (నమస్తే తెలంగాణ) : వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సోమవారం జరిగిన ఎన్నికల్లో పట్టభద్రులు ఓటేయగా, బ్యాలెట్ బాక్సులను అదే రాత్రి నల్లగొండకు భారీ బందోబస్తు మధ్య తరలించారు. వచ్చే నెల 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగనుంది. విద్యావంతులైన ఓటర్ల తీర్పు ఈసారి ఎలా ఉంటుందోనని ఆయా పార్టీల నాయకుల్లో ఆసక్తి నెలకొన్నది. పోలింగ్ ముగియగానే ఎన్నికల ఏజెంట్లు, అధికారుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి వాటిని లెక్కింపు కేంద్రాలకు రాత్రికి రాత్రే తరలించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. అయితే అసెంబ్లీ సహా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేసేందుకు ఉత్సాహం చూపిన ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల పో లింగ్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదు. గతేడాది చివరలో జరి గిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో నమోదైన ఓటిం గ్‌తో పోల్చితే జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లోనూ ఎంపీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పడిపోయింది. పట్టభద్రుల ఎన్నికల్లో జనగామ డివిజన్ లోని ఏడు మండలాల్లో 76.48 శాతం, స్టేషన్‌ఘ న్‌పూర్ డివిజన్‌లో 76.10 శాతం ఓట్లు పోలవ్వగా, జిల్లా సగటు పోలింగ్ 76.34శాతంగా నమోదైంది. జిల్లాలోని 12 మండలాల్లో మొత్తం 23,419 మంది పట్టభద్రులకు గానూ 17,879 మంది (76.34శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందులో పురు షులు 11,598 మంది, మహిళలు 6,280 మంది, ఇతరులు ఒకరు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

జిల్లాలో డివిజన్ల వారీగా మొత్తం ఓట్లు.. పోలైన ఓట్లు

డివిజన్	మొత్తం ఓట్లు	పోలైనవి	పురుషులు	స్త్రీలు	శాతం
జనగామ	14,886	11,385	7,324	4,061	76.48
స్టే.ఘన్‌పూర్	8,533	6,494	4,275	2,219	76.10
జిల్లా	23,419	17,879	11,598	6,280	76.34

జనగామ డివిజన్‌లో 76.48శాతం పోలింగ్..

జనగామ డివిజన్‌లో మొత్తం 14,886 మంది ఓటర్లు ఉండగా 11,385 మంది (76.48శాతం) పోలయ్యాయి. వీటిలో 7,323 మంది పురుషులు, 4,061 మంది మహిళలు, ఒకరు థర్డ్‌జెండర్ ఓటరు ఓటు హక్కు వినియోగించుకున్నారు. బచ్చన్నపేట మండలంలో 75.64శాతం, దేవరుప్పులలో 78.53శాతం, జనగామలో 74శాతం, లింగాలఘనపురంలో 78.53 శాతం, నర్మెటలో 77.56శాతం, రఘునాథపల్లిలో 79.90శాతం, తరిగొప్పులలో 79.57శాతం మంది పట్టభద్రులు ఓటేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌లో 76.10శాతం పోలింగ్..

జనగామ డివిజన్‌లో మొత్తం 8,533 మంది ఓటర్లు ఉండగా 6,494 మంది పట్టభద్రులు (76.10శాతం) పోలయ్యాయి. వీటిలో 4,275 మంది పురుషులు, 2,219 మంది మహిళలు, 1 థర్డ్‌జెండర్ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. చిల్పూరు మండలం లో 78.68 శాతం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 78.44 శాతం, కొడకండ్లలో 70.65శాతం, పాలకుర్తిలో 75.28శాతం, జఫర్‌గడ్‌లో 77.10శాతం మంది ఓటు వేశారు.

పోస్టల్ బ్యాలెట్లతో కలిపి ఓట్ల లెక్కింపు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
- హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారితో వీడియోకాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 28 : పోస్టల్ బ్యాలెట్లతో కలిపి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టాలని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఓట్ల లెక్కింపుపై మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌తో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వికాస్‌రాజ్ మాట్లాడుతూ జూన్ 4వ ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ హాల్లో నిర్దేశిత రౌండ్ల చొప్పున లెక్కింపు చేపట్టాలన్నారు. ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ కౌంటింగ్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించాలని వికాస్‌రాజ్ ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ఫలితాలు పూర్తయిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈవీఎం యంత్రాలను గోదాముల్లోకి సురక్షితంగా చేర్చాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఓట్ల లెక్కింపుపై అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్

జనగామ చౌరస్తా, మే 28 : పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో త్వరలో చేపట్టే ఓట్ల లెక్కింపుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వా న్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భువనగిరి, వరంగల్ (ఎస్సీ) లోక్‌సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆయన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వచ్చే నెల 4న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రి య విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి కౌంటింగ్ గదిలో 17 టేబుల్స్ ఉంటాయని పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్ బటన్ నొక్కగానే వెలువడే ఫలితాలను అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లకు వి నిపించేలా వివరించాలని ఆయన సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల నోడల్ అధికారి అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ ఏజెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

మూడో రోజు ఫస్టియర్‌లో 1604 మంది, సెకండ్ ఇయర్‌లో 585 మంది హాజరు

జనగామ చౌరస్తా, మే 28 : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. జనరల్ విభాగం గణితం 1, వృక్షశాస్త్రం, పొలిటికల్ సైన్స్ పరీక్షకు 1303 మంది, ఒకేషనల్‌కు 301 మంది కలిపి మొత్తం 1604 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి (డీఐఈవో) కే ఆంజనేయరాజు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 76 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించిన సెకండ్ ఇయర్ జనరల్ విభాగంలో గణితం 2 ఏ, వృక్షశాస్త్రం, పొలిటికల్ సైన్స్ పరీక్షకు 451 మంది, ఒకేషనల్ పరీక్షకు 134 మంది కలిపి మొత్తం 585 మంది హాజరయ్యారు. 28 మంది జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆంజనేయరాజు వెల్లడించారు.

స్వామివారి కల్యాణంలో ఈవో లక్ష్మీప్రసన్న దంపతులు

స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకులు

వైభవంగా వెంకన్న మాస కల్యాణం

108 బంగారు పద్మాలతో పూజలు

చిల్పూరు, మే 28 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి మాస కల్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. శ్రవణ నక్షత్రం సందర్భంగా వివిధ పండ్ల రసాలతో అభిషేకం చేసిన అర్చకులు ఉత్సవమూర్తిని చందనోత్సవంతో అలంకరించారు. హోమం నిర్వహించిన అనంతరం 108 బంగారు పద్మాలతో పూజలు చేశారు. స్వామి వారికి తిరుపతిలో నిర్వహించినట్లుగా అష్టాదశ పాద పద్మారాధన నిర్వహించారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న దంపతులు, భక్తులు మొక్కులు చెల్లించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, దేవస్థాన శాశ్వత దాత, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి-శంకరలక్ష్మి దంపతులు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఆడెపు రమేశ్, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది కృష్ణ, గాదె రాజశేఖర్, మహేశ్, విశాల్, మల్లికార్జున్, లక్ష్మి పాల్గొన్నారు.

సైన్స్ టీచర్లు లెక్కలు చెప్పడమేంటి..?

ప్రభుత్వ జీవో సవరించాలని డీఈవోకు ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ వినతి

డీఈవో రాముకు వినతిపత్రం ఇస్తున్న ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ప్రతినిధులు

జనగామ, మే 28 (నమస్తే తెలంగాణ) : సైన్స్ టీచర్లను లెక్కలు బోధించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సమంజసం కాదని ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ సైన్స్ టీచర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో ఆర్‌సీ 77 ప్రకారం గణితశాస్త్ర ఉపాధ్యాయులు 7, 8, 9, 10 తరగతులకు గణితం బోధిస్తున్నారని తెలిపారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు 6వ తరగతి గణితం 8, 9, 10 తరగతులకు భౌతిక శాస్త్రాన్ని బోధిస్తున్నారన్నారు. కానీ ఇటీవల పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి మెమో నంబర్ 11143 / 2023 ద్వారా 6 ,7 తరగతులకు గణితాన్ని భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బోధించాలని, 8, 9,10 తరగతులకు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొన్నారని తెలిపారు. ఇప్పటికే పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు అదనపు పనిభారం ఉండడం సహా పాఠ్యాంశాలను బోధిస్తున్నారని వివరించారు. దీనిపై పున సమీక్షించి గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు 6 నుంచి 10 తరగతి వరకు గణితం, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు 6 నుండి 10 తరగతులకు భౌతిక శాస్త్రం బోధించేలా ఉత్తర్వులను సవరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఈవోను కలిసిన వారిలో ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి బండోజు శ్రీనివాసాచారి, కమిటీ సభ్యులు బాలరాజు, అంజిరెడ్డి, ఎండీ ఖాసిం, ఎన్ఎన్ రాజు, బానోత్ రవీందర్, ఉమాదేవి ,పద్మ మాలతి ఉన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఎల్కతుర్తి, మే 28 : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నాగరాజు (37) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు మంగళవార తెలిపారు. నాగరాజు తన 7.25 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. రెండు సంవత్సరాల నుంచి పెట్టుబడుల కోసం రూ. 5 లక్షల వరకు అప్పు చేశాడు. అయితే దిగుబడి సరిగ్గా రాకపోవడంతో అప్పులు తీర్చలేననే బెంగతో నాగరాజు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వేప చెట్టుకు ఉరేసుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు వెళ్లేసరికి మృతి చెంది ఉన్నాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య కల్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వర్ధన్నపేట: ఇంటి తలుపు బెడెం కత్తిరించి చోరీకి పాల్పడిన ఘటన వర్ధన్నపేట పట్టణంలో మంగళవారం జరిగింది. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన గుజ్జ ఆనందరావు కుటుంబంతో కలిసి సోమవారం హైదరాబాద్‌కు పనిమీద వెళ్లాడు. దీంతో గుర్తుతెలియ ని దుండగులు సోమవారం రాత్రి ప్రహరీ దూకి ఇంటి తలుపునకు ఉన్న బెడెంను కత్తిరించారు. లోపలికి చొరబడి బీరువాలో ఉన్న నగదుతోపాటు బంగారాన్ని అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గిర్మాజీపేట, మే 28: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డీఈవో వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లాలోని ప్లాటినం జూబ్లీ హైస్కూల్-ఏ, బీ రెండు కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 806 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. కాగా, జిల్లాలోని ఆరు మోడల్‌స్కూళ్లలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో 40సీట్ల చొప్పున ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఈ నెల 31లోగా www. tsmodel schools.com వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో కోరారు.

31 వరకు ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తు గడువు

నర్మెట, మే 28 : పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ టీ శరత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచితంగా ఇంగ్లిషు మీడియంలో నాణ్యమైన విద్య అందించే మోడల్ కళాశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యే పల్లాతో కురుమ సంఘం నాయకులు

బీరప్ప ఆలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలి

బచ్చన్నపేట మే 28 : మండలంలోని కేసిరెడ్డిపల్లిలో నిర్మించిన బీరప్ప ఆలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డిని కురుమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం జనగామలోని క్యాంపు కార్యాలయంలో పల్లాను కలిసి మాట్లాడారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో కనెక్షన్ ఇచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే పల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు కనకయ్య, నర్సింహులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'పద్మ' అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 28 : వచ్చే జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ కళా, సేవా రంగాల్లోని ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్న 'పద్మ' అవార్డులకు జిల్లాలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బీ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో కళారంగం, సామాజిక సేవ, ప్రజాసేవ, విజ్ఞాన శాస్త్రం, ఇంజినీరింగ్, వ్యాపారం, పరిశ్రమలు, వైద్యశాస్త్రం, సాహిత్యం, విద్య, క్రీడారంగాల్లో విశేష కృషి చేస్తున్నవారు వచ్చే నెల జూన్ 3వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తిగలవారు 800 పదాలకు మించకుండా వారు చేసిన కార్యక్రమాల వివరాలను ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ www. padmaawards.gov.in దరఖాస్తు ఫారంలో నింపి జిల్లా కలెక్టరేట్‌లోని సెకండ్ ఫ్లోర్‌లోని యువజన, క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని వెంకట్‌రెడ్డి సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, మే 28 : జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ ఏరియాకు చెందిన గంగరబోయిన గట్టమ్మ (67) మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గట్టమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ గట్టమ్మ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సురేశ్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు దేవరుప్పలలో ఉపాధిహామీ ప్రజావేదిక

దేవరుప్పుల, మే 28: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఉపాధిహామీ పథకంలో 15 విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఎంపీడీవో లక్ష్మీనారాయణ మంగళవారం విలేకరులకు తెలిపారు. గ్రామాల్లో ఇప్పటి వరకు ఉపాధిహామీ సామాజిక తనిఖీలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఉన